

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 240 | పేజీలు 11 | వెల 4/- | ఆదివారం 17 ఆగష్టు 2025




# స్త్రీశక్తి గ్రాండ్ సక్సెస్!

- ఉచిత బస్సు పథకంతో మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం
- ఉచిత బస్సు ప్రయాణానికి మహిళల నుంచి భారీ స్పందన
- 30 గంటల్లో 12 లక్షల మంది ప్రయాణం.. రూ.5 కోట్ల ఆదా
- గ్రామం నుంచి నగరం వరకు.. ప్రతి మహిళకు ప్రయోజనం
- సూపర్ సిక్స్ హామీలకు శుభారంభం.. సీఎం చంద్రబాబుకు జేజేలు
- వైసీపీ ఫేక్ ప్రచారం విఫలం.. ప్రజలు పట్టించుకోలేదు

*స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభమైన స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం, శనివారం నుంచే పూర్తిస్థాయిలో అమలుకై మహిళల విశ్వాసాన్ని కూటమి వైపు మళ్లించింది. ప్రారంభ 30 గంటల్లోనే 12 లక్షల పైగా మహిళలు ప్రయాణించగా, సర్కారుకు విపరీతమైన క్రెడిట్ లభించింది. మహిళల జీవనశైలిలో మార్పు తీసుకొచ్చే ఈ సూపర్ సిక్స్ హామీ అమలవుతుండటంతో వైసీపీ శిబిరం రాజకీయంగా అసహనం వ్యక్తం చేస్తోంది. "ఇవి నెట్టుకోలేవు" అన్న జగన్ వ్యాఖ్యలు ఇప్పుడు ప్రజల మధ్య నమ్మకార్హత కోల్పోతున్నాయి. ఓటు బ్యాంకు వైపు చలనం స్పష్టమవుతున్న వేళ, ఫేక్ ప్రచారాలతో దెబ్బతీయాలని వైసీపీ ప్రయత్నించినా – ప్రజల నిర్ణయం మాత్రం సంక్షేమ పాలనకే మద్దతుగా స్పష్టంగా ఉంది.*

# ఉద్యమాల యోధుడు సర్ధార్ గౌతు లచ్చన్న

- ఉద్యమాలకు చిరునామా లచ్చన్న
- జాతికి స్ఫూర్తి అయిన నాయకుడు
- జయంతి వేడుకల్లో మంత్రి అచ్చెన్న పాల్గొనకం
- రైతు-బడుగు వర్గాల కోసం జీవనయానం
- సమానత్వమే లచ్చన్న ఆశయం
- రాష్ట్ర పండుగలా లచ్చన్న జయంతి



# శ్రీకృష్ణుడి బోధనలు అనుసరణీయం

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- అరవింద్ నగర్ లో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి
- శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దగ్గుపాటి
- భగవద్గీతలో కృష్ణుడు చూపిన మార్గమే.. జీవిత పరమార్థం



# గౌతు లచ్చన్నే.. ఉద్యమాలకు మార్గదర్శి!

**- జయంతి సందర్భంగా నివాళి అర్పించిన సీఎం**



**అమరావతి, ఆగష్టు 16(ఎల్లో సింగం):**
ఉద్యమ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి, నిర్భయ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. "అణగారిన వర్గాల పక్షంగా ధైర్యంగా నిలబడి గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, ఆయన చూపిన ప్రజాసేవా మార్గం నేటి తరానికి మార్గదర్శకం" అని సీఎం ఓ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించే గౌరవం కూటమి ప్రభుత్వానిదని గర్వంగా వెల్లడించారు. "సర్దార్ లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన ఉద్యమ చరిత్రను, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను స్మరించుకుందాం" అంటూ ఆయన కోరారు. అనంతరం, గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# పేదల ఆశాజ్యోతి లచ్చన్న

**- మంత్రి లోకేష్ ఘన నివాళి**



**అమరావతి, ఆగష్టు 16(ఎల్లో సింగం):**
"పేదల ఆశాజ్యోతి, బలహీన వర్గాల పోరాట స్ఫూర్తి సర్దార్ గౌతు లచ్చన్న రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం జీవించిన మహానేత" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో పోస్టు చేసిన లోకేష్, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రైతు, కార్మిక, బలహీన వర్గాల నాయకుడిగా లచ్చన్న చూపిన పోరాట పటిమ ఎనలేని దని పేర్కొన్నారు. "అందరికీ ప్రేరణగా నిలిచిన లచ్చన్న ఆశయాల సాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి" అంటూ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని మంత్రి అన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన సేవలను ఈ తరం గుర్తుంచుకోవాలని కోరారు.



*ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్, శుక్రవారం ఉండవల్లిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు.*

# స్త్రీశక్తి గ్రాండ్ సక్సెస్!



- ఉచిత బస్సు పథకంతో మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం
- ఉచిత బస్సు ప్రయాణానికి మహిళల నుంచి భారీ స్పందన
- 30 గంటల్లో 12 లక్షల మంది ప్రయాణం.. రూ.5 కోట్ల ఆదా
- గ్రామం నుంచి నగరం వరకు.. ప్రతి మహిళకు ప్రయోజనం
- సూపర్ సిక్స్ హామీలకు శుభారంభం.. చంద్రబాబుకు జేజేలు
- వైసీపీ ఫేక్ ప్రచారం విఫలం.. ప్రజలు పట్టించుకోలేదు



**అమరావతి, ఆగష్టు 16(ఎల్లో సింగం):** స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం గ్రాండ్సక్సెస్ అయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభించిన స్త్రీశక్తి పథకం శనివారం నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఈ పథకంతో సర్కారు ప్రతిష్ట ఒక్కసారిగా పెరిగిపోయింది. కూటమి ప్రభుత్వంపై మహిళలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఉచిత బస్సు పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఈపథకం ప్రారంభమైన తరువాత 30 గంటల్లో 12 లక్షల మందికి పైగా మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. పథకం తొలిరోజు ఉచిత బస్సు ప్రయాణాలతో రూ.5కోట్ల మేర మహిళలు ఆదా చేసుకున్నారు. ఈనెల 18తేదీ సోమవారం నుంచి పని దినాలు కావడంతో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రయాణించే అవకాశం ఉండటంతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు.. వారి గౌరవా న్ని పెంచే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 2.62కోట్లమంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నారు. పథకం అమలుకు నెలకు రూ.162కోట్లు, ఏడాదికిరూ.1,942 కోట్లు ఖర్చవుతుంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వి నియోగం చేసుకుంటున్న మహిళలు పలువురు మాట్లా డుతూ తాము ఈ సౌకర్యాన్ని అస్సలు ఊహించలేదని చెప్పారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అమలు చేయటం కష్టమనుకు న్నామని, అయినప్పటికీ ప్రభుత్వం తమకు ఉచిత బస్సును అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని పలువురు ఉద్యోగినులు తెలిపారు. మరికొందరు మహిళలు మాట్లాడుతూ తమకు కనీసంలో కనీసం రూ.2వేల చొప్పున నెలకు ఆదా అవుతుందని పేర్కొ న్నారు. తాము పనులపై రోజూ 20 నుంచి 25 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తామని దీనికి రోజుకు 70 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ సొమ్ము మిగులుతుందని తెలిపారు. దీంతో నెల మొత్తం మీద 2000వరకు ఆదా అవుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు ఎక్కడనుంచి ఎక్కడికైనా ప్రయాణించేం దుకు వీలుగా కూటమి ప్రభుత్వం 8 వేల పైచిలుకు బస్సులను ఏర్పాటు చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు సహా ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటికి గ్రామ స్థాయి నుంచి నగర, పట్టణ స్థాయి వరకు మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పొద్దు పొద్దున్నే పనులకు వెళ్లేవారు, కార్యాలయాలకు వెళ్లేవారు కూడా ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారు.

### కదులుతున్న పునాదులు.. గంగవెర్రులు

సూపర్సిక్స్ పథకాలు సూపర్హిట్ అవుతుంటే జగన్రెడ్డికి, వైసీపీ ముఠాకు కంటిమీద కునుకు రావ టం లేదు. నిజానికి ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటిం చినప్పుడు వాటిని అమలు చేయటం కష్టమని జగన్ రెడ్డి అనుకున్నాడు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థను ఐదేళ్ల తన పాలనలో కోలుకోలేని విధంగా కుళ్లబొడిచి వెళ్లి నందున.. తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయటం అసాధ్యమని జగన్రెడ్డి గుడ్డి నమ్మకంతో ఉన్నాడు. అయితే సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక తన అపార అనుభవంతో ఆర్థిక చిక్కుముళ్లు విప్పుకుంటూ ఒకటొకటిగా సూపర్ సిక్స్ హామీలు అమలుచేస్తున్నారు. అసలు రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నాంది పలికిందే టీడీపీ ప్రభుత్వాలు అనే విషయాన్ని మరిచి..సంక్షేమ పథకాలపై సర్వ హక్కులు తనకు మాత్రమే ఉన్నాయనే పిచ్చి భ్రమలో ఉన్న జగన్ కు ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతుండటంతో తన కాళ్లకింద నేల కదిలి పోతున్న దశలో గంగవెర్రులెత్తుతున్నారు.

### ఫేక్ ప్రచారమే అజెండా

అందుకే ప్రభుత్వం ఏ కార్యక్రమం ప్రారంభించినా అందులో మంచి గురించి ఆలోచించకుండా అడ్డగోలు గా ఫేక్ ప్రచారం చేయటమే వైసీపీ నేతలు, పేటీఎం బ్యాచ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకం ప్రారంభిస్తే.. మూడు సిలిండర్లూ ఒకేసారి ఇవ్వటం లేదని యాగీ చేశారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు ఉన్నా అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమచేస్తే..ఏవేవో లెక్కలు తీసుకొచ్చి అందరికీ ఇవ్వటం లేదంటూ నీలి, కూలి మీడియాలో కథనాలు వండివార్చారు. ఇప్పుడు స్త్రీ శక్తి పేరుతో ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై దుష్ప్రచారం ప్రారంభించారు. ఎక్కడెక్కడి వీడియోలో తెచ్చి చూడండి.. ఉచిత బస్సు అని పెట్టారు కానీ ఎక్కించుకోవడం లేదని రచ్చచేశారు. ఏసీ బస్సు ల్లో ఎందుకు ఫ్రీ లేదు.. పేదలు ఏసీ బస్సుల్లో వెళ్ల కూడదా అన్న అతి తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. ఏసీ, వోల్వో,గరుడ,నాన్-స్టాప్ బస్సుల్లో ఈ పథకం అమలు చేయడం లేదంటూ, ఏ బస్సులోనైనా ఫ్రీ అని చెప్పి కొన్ని బస్సులకే పరిమితం చేశారని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఫ్రీ ప్రయాణం అని చెప్పి ఈ ఆంక్షల తో పలు బస్సులు మారితే తప్ప ప్రయాణించలేని పరిస్థితి కల్పించిందని వైసీపీ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. స్త్రీశక్తికి అనుమతించిన బస్సుల్లో శ్రీకాకుళం నుంచి తిరుపతికి వెళ్లగలరా అని తప్పుడు విమర్శలు చేస్తోంది.

### ఆర్థిక చేయూత కోసమే..

స్త్రీశక్తి పథకం ఉద్దేశం మహిళలపై ఆర్థిక భారం తగ్గించేందుకే తప్పవిలాసయాత్రలు చేయడానికి కాదు. ఈ విషయం మహిళలకు అర్థమయింది. కానీ వైసీపీ పేటీఎం బ్యాచ్కే ఇంకా అర్థంకావటం లేదు. రాష్ట్రంలో ప్రధాన నగరాలు, పెద్ద పట్టణాల్లో, వాటి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలు, విద్యార్థి నులు... చదువులు, ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు, రోజువారీ కూలిపనులు చేసుకునేందుకు రోజూ బస్సు ల్లో ప్రయాణిస్తుంటారు. వారందరికీ స్త్రీశక్తి పథకంతో ఎంతో ఉపశమనం లభిస్తుంది. వారందరూ ఈ పథ కంతో చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కాగా స్త్రీశక్తి పథకం ఉపయోగించుకొని మహిళలు తీర్థయాత్రలకు కూడా వెళ్ళవచ్చు. ఉదాహరణకు శ్రీకాకుళంలో నివ సిస్తున్న మహిళలు విజయవాడ కనకదుర్గమ్మని దర్శిం చుకోవడానికి ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణించవచ్చు. ఒకవేళ డైరెక్ట్ బస్సులు దొరక్కపోతే టికెట్ కొనవలసిన అవసరం లేదు కనుక రెండు బస్సులు మారవచ్చు. వాస్తవానికి రైలుతో పోలిస్తే బస్సు ప్రయాణం కొంత ఇబ్బందికరంగానే ఉంటుంది. అందుకు సిద్ధపడి బస్సు ఎక్కుతున్నప్పుడు రెండు బస్సులు మారడం పెద్ద కష్టమేమీ కాదు. స్త్రీశక్తి పథకంపై వైసీపీ ఇంకా విమర్శలు కొనసాగిస్తే దీని వలన లబ్ధి పొందుతున్న మహిళలే ఛీ కొడతారు.

### ఎంతో ఆలోచించి పకడ్బందీగా..

ఉచితబస్సు పథకాన్ని ప్రారంభించి ఒక్క రోజు మాత్రమే అయింది. అందులో లోటుపాట్లు ఏమైనా ఉంటే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సవరించుకుని పూర్తి స్థాయిలో మహిళలకు మెరుగైన సేవలు అందిస్తుంది. అన్న క్యాంటీన్లు అద్భుతంగా నడుస్తూండటమే దీనికి ఉదాహరణ. వాస్తవానికి ఈ పథకం అమలుపై ప్రభు త్వం అనేక సార్లు యోచించింది. ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి..ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిపోయినా.. ఇంకా ఉచిత బస్సును ప్రారంభించలేదని.. మహిళల ను మోసం చేస్తున్నారని.. జగన్ స్వయంగా అనేక సందర్భాల్లో ఆరోపించారు. దీంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెరవకుండా స్త్రీ శక్తి పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ పరిణా మాలపై మహిళా లోకం.. ఆనందం వ్యక్తం చేస్తోంది. మరీ ముఖ్యంగా సీఎం చంద్రబాబుపట్ల కృతజ్ఞత చాటు తోంది. ఏది ఏమైనప్పటికీ చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ కొట్టేస్తున్నారు. వీటితో వైసీపీ ఓటు బ్యాం కు తారుమారు అవుతోందనే భయంతో కోడిగుడ్డుకి ఈకలు పీకుతున్నారు. స్త్రీశక్తితో జగన్ ఇలాగే ఆటలాడు కుంటే ఏదో రోజు వాళ్ళే బుద్ధిచెపుతారు. వైసీపీ ఎంత ఆయాసపడినా ఉపయోగం ఉండదు. తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలే తరిమి కొడతారు.

### ప్రతి కుటుంబానికి ఒక రోజుకు రూ.1160 ఆదా!

డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట నుండి విజయవాడకు ప్రయాణించిన ఐదుగురు సభ్యుల కుటుంబానికి, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా రూ.1160 లబ్ధి చేకూరింది. ఈ కుటుంబంలో ముగ్గురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉండగా, ఒక రూపాయి ఖర్చు లేకుండా వారు సురక్షితంగా విజయవాడ చేరుకున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ వినూత్న పథకానికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఏలూరు అభివృద్ధికి బలోపేతం

**- మంత్రి లోకేష్ను కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు/అమరావతి, ఆగస్టు 16(ఎల్లో సింగం):** ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, నిధుల అవసరాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని మంత్రి కి అందజేశారు. వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, నూజివీడు ఐఐఐటి, ఏలూరు డిగ్రీ కళాశాలకు నిధుల మంజూరు, జిల్లాలో గ్రంథాలయ భవనం నిర్మాణం, గిరిజన ప్రాంతం కొయ్యలగూడెంలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు మంజూరులు కోరారు. అలాగే సీఎంఆర్ఎఫ్ నిధుల జాప్యం, పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, కోకో రైతుల సమస్యలు, కొల్లేరు నివేదిక ఆలస్యం, సత్యసాయి పథకం వర్కర్ల జీతాల విషయాలు కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర పుస్తకాన్ని లోకేష్ గారు ఎంపీ మహేష్ కు బహుకరించారు.

# ఉద్యమాల నిప్పుకణిక డా.సర్ధార్ గౌతు లచ్చన్న

**- లచ్చన్న వ్యక్తిత్వం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**

**- లచ్చన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-రైతులకు, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు**

**- సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం**

**- సర్ధార్ లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది**

విజయవాడ, ఆగస్గ్ 16:ఎల్లో సింగం

సమాజంలోఅసమానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే పునాది. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన "సర్ధార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు.

**లచ్చన్న సేవలు యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**

ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న , యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభావంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు.

**రైతు హక్కుల కోసం నిరంతర పోరాటం**

రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు. స్వాతంత్ర్యం వచ్చాక లచ్చన్న లక్ష్యం పేదల సంక్షేమం. రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు వీరందరికీ న్యాయం చేయడమే ఆయన జీవన ధ్యేయం. పదవుల కోసం ఆయన పోరాడలేదు, ప్రజల కోసం పోరాడారు. అసెంబ్లీలో, పార్లమెంటులో ఎన్ని సార్లు ఎన్నికైనప్పటికీ, ఆయన గళమెత్తింది ఎప్పుడూ బలహీన వర్గాల కోసం మాత్రమే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన దృఢ సంకల్ప పోరాటానికి, ఆయనకు 'సర్ధార్' బిరుదు లభించింది. జెంటిల్మెన్ అగ్రిమెంట్ సమయంలో తెలంగాణ ప్రాంతానికి హామీలు ఇవ్వడంలో ఆయన చూపిన కట్టుబాటు ఆయన దూరదృష్టిని తెలియజేస్తుంది. పదవులు కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఇది నిజమైన నాయకత్వానికి ఉదాహరణ. ఆయన జీవితం ఒక ప్రజాసేవా గాథ. తోటపల్లి జలాశయానికి ఆయన పేరు పెట్టడం చిన్న విషయం కాదు, ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో రాష్ట్రం గుర్తించిన చిహ్నం.

**ఎన్జీ రంగా శిష్యుడుగా రాజకీయాల్లో కీలక పాత్రను పోషించారు**

ప్రజాస్వామ్యం అంటే ప్రజలే కేంద్రబిందువు అని ఆయన ఎప్పటికీ నమ్మారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఆయన జీవితం అంతా ప్రజల కోసం అంకితం అయింది. సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల కష్టాలను తీర్చారని అన్నారు. 1978లోనే



చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి ఛైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. ఆయన తరం నాయకులు ఎన్ని కష్టాలు పడినా ప్రజల కోసం వెనక్కి తగ్గలేదు. అందుకే ఆయన పేరు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రజల కోసం పదవులు కాకుండా, ప్రజల కోసం త్యాగం చేయడం ఎలా ఉండాలో గౌతు లచ్చన్న గారు చూపించారు. ఎన్జీ రంగా గారి కోసం పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి అదే స్థానంలో ఎన్జీ రంగా ను గెలిపించుకొని గురుభక్తిని చాటుకున్నాడని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ చిరస్మరణీయాలు. తన జీవితాంతం, ఆయన దేశానికి అంకితభావంతో సేవ చేశారని, యువతకు ప్రేరణగా నిలిచారని అటల్ బీహారి వాజ్‌పేయి కూడా పేర్కొన్నారని తెలిపారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు.

**బీసీల అభివృద్ధికి తెలుగుదేశం కట్టుబడి ఉంది**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వారిని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉంది. తెలుగుదేశం స్థాపకుడు నందమూరి తారకరామారావు తొలిసారిగా బీసీలకు గౌరవప్రద స్థానాలు కల్పించి, వారికి రాజకీయ శక్తి ఇచ్చారు. ఆ మార్గాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు మరింత బలపరుస్తూ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, వృత్తుల వారీగా అభివృద్ధి పథకాలు, విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి రంగంలోనూ బీసీలకు సమాన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం. బీసీల పురోగతి లేకుండా సమాజ పురోగతి అసాధ్యం. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని పార్టీ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం శాఖ మంత్రి ఎస్. సవిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గనులు % భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ,పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 ( ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ –**

%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు .ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ %–

%ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ –**

%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల



పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచింది

**-పశ్చిమ నియోజకవర్గంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్**

**-సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం**

**-మహిళలకు 800 చీరలు పంపిణీ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్**

**-మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం**

**-టిక్కెట్ కొనుకొని ప్రయాణించిన ఎంపీ**

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి :
మహిళా సాధికారత పెరిగేందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం కానుక రాష్ట్రంలోని మహిళలకు ఆనందం తో పాటు ఆత్మవిశ్వాసం పెంచిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని సితార లేబర్ కాలనీ గ్రౌండ్ వద్ద ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ప్రారంభించారు. అంతకు ముందు సీఎం చంద్రబాబు చిత్ర పటానికి ఎంపీ కేశినేని శివనాథ్ మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అలాగే ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో 800 మంది మహిళలకు ఎంపీ కేశినేని శివనాథ్ పసుపు కుంకుమ తో పాటు చీరలు పంపిణీ చేశారు. అనంతరం లేబర్ కాలనీ గ్రౌండ్ నుంచి స్వాతి థియేటర్ వరకు మహిళలతో కలిసి బస్సు ప్రయాణం చేశారు. కండక్టర్ కి డబ్బులు చెల్లించి ఎంపీ కేశినేని శివనాథ్ టిక్కెట్ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మహిళలతో మాట్లాడి ఉచిత బస్సు ప్రయాణం వల్ల వారికి ఎలాంటి మేలు కలుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కోసం 8 వేల 500 బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ లోని పథకాలు సీఎం చంద్రబాబు విజయవంతంగా అమలు చేయటంతో ఎమ్మెల్యే జగన్ కి ఏమి మాట్లాడాలో అర్ధంకావటం లేదన్నారు. ప్రజలు కూడా జగన్ ను వ్యతిరేకిస్తున్నారని అందుకు నిదర్శనం పులివెందులో తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం పులివెందులో తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయంసాధించటం అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, కార్పొరేటర్ మైలవరపు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, మూరబోయిన రాంబాబు, చిన్న సుబ్బయ్య, కుంచం దుర్గారావు, సంతోష్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలా మాధవ, డైరెక్టర్స్ మైలపల్లి రాజు, సి.అరుణ్, క్లస్టర్ ఇన్చార్జ్ వి.నరసింహారావు, క్లస్టర్ ఇన్చార్జ్ యెదుపాటి రామయ్య, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు మారం రోజా, ఆరవేటి నిర్మల, అంజనా, అన్నంసాయి, సునీత లతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ....

## పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
బొబ్బిలి లో రైతులు ట్రాక్టర్లతో విజయోత్స వ ర్యాలీని శనివారం ఘనంగా నిర్వహించా రు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూట మి ప్రభుత్వం చేస్తున్న కృషికి కృతజ్ఞతగా ఎమ్మె ల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో ఘనంగా 120 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎమ్మె ల్యే బేబినాయన మాట్లా డుతూ సూపర్ సిక్స్ లో మాట ఇచ్చిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూట మి ప్రభుత్వం రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం వారి ఖాతాల లో ఏడాదికి రూ.20 వే లు జమ చేయడం జరు గుతుందని అన్నారు. మొదటి విడ తగా రూ 7 వేలు ను రాష్ట్రంలో 47.86 లక్షల రైతుల ఖాతాలలో జమ చేయ డం జరిగిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.బొబ్బిలి నియోజకవర్గం లో 35 ,054 మంది రైతులకు రూ.24.14 కోట్లు మంజూరు చేసార ని అన్నారు.ఈ కార్యక్ర మంలో బొబ్బిలి నియో జకవర్గ రైతులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంధాలయ శాఖ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, చింతల రామకృష్ణ , బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సు పల్లి వెంకటనాయుడు, బొబ్బిలి మండలం టీడీ పీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, సర్పం చ్ లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



# ఉట్టి కొట్టి సందడి చేసిన చిన్నారులు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..,
బొబ్బిలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుఘనంగా నిర్వహించా రు. శనివారంశ్రీకృష్ణుడికి పూజ లు,అభిషేకాలు నిర్వహి ంచారు. శనివారం రాత్రి జగన్నాధపురం వీధిల్లో చిన్నారులతో ఉట్ల క్రీడ ను ఆనందో త్సవాలతో జరుపుకున్నారు. ఉట్టి కొట్టే పోటీలలో గెలుపొం దిన వారికి బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో యువత, చిన్నారులు, మహిళలు వీధి పెద్దలు తదితరులు పాల్గున్నారు...



# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

విజయవాడ,ఎల్లో సింగం ప్రతినిధి :
46 వ డివిజన్ దీన్ దయాళ్ నగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్ శర్మ నగర్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , మాజీ కార్పొరేటర్ గుర్రం కొండ అన్నారు. డివిజన్ పర్యటనలో భాగంగా శనివారం కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి సిండికేట్ బ్యాంక్ కాలనీ, రాజీవ్ శర్మ నగర్, దీన్ దయాళ్ నగర్, అంబేద్కర్ నగర్, లో తిరిగి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ముందుగా లంబాడి పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వర్షాకాలం స్లాబు లీకేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, పై కప్పు నుంచి ఆరోగ్య కేంద్రం లోనికి వర్షపు నీరు దిగుతుందని డాక్టర్ సుధా తెలిపారు. లీకేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. తదుపరి అంబేద్కర్ నగర్ లోని ఔట్ ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ లో పూడికలు తీసి , తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేయాలని, డ్రైన్ల ను అనుకోని ఉన్న ఆక్రమణలను తొలగించాలని స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. నిరంతరం ఇంజనీరింగ్ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సిల్ట్ ను తొలగించాలని పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూడాలని డీ ఈ కరుణాకర్, ఎ ఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆనంద్ కు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కోరారు. ఈ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు గుర్రం కొండ, పోతినిడి లోకేష్, దేవిన హరిప్రసాద్, పైలా సురేష్ అవ్వారు బుల్లబ్బాయి, దీటి ప్రభుదాస్ , పోతిన భేసు కంటేశ్వరుడు , చుక్కా నరేష్, పట్నాయక్, ఉమా కాంత్, మాధవన్, జోజి కుమార్, పిళ్ళ పవన్, ఆకారపు విజయ కుమారి, , పచ్చిపులుసు శివప్రసాద్ , పల్లెపోగు ప్రసాద్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్,కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు



# కైకలూరు లో స్వాతంత్ర్య సమర యోధులు " సర్ధార్ గౌతు లచ్చన్న " 116 వ జయంతి

ఏలూరు జిల్లా కైకలూరు
కైకలూరు లో స్వాతంత్ర్య సమర యోధులు " సర్ధార్ గౌతు లచ్చన్న " గారి 116 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి " సర్దార్ గౌతు లచ్చన్న " గారి జయంతి ని అధికారికంగా జరపాలని ప్రకటించారు. అందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు " శ్రీ నారా చంద్రబాబు నాయుడు " గారి కటౌట్ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాధ్ రాజు,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కె.కె.బాబు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,యమ్.డి.జానీ,పరసా ఏడుకొండలు, నియోజవర్గం గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు,ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,పెచ్చేట్టి శ్యామ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాధ్ రాజు,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కె.కె.బాబు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,యమ్.డి.జానీ,పరసా ఏడుకొండలు, నియోజవర్గం గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు,ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,పెచ్చేట్టి శ్యామ్, మైనారిటీ నాయకులు యమ్.డి.ఉస్మాన్, సయ్యద్ భాషిద్,సయ్యద్ బషీర్,వేములపల్లి కారుణ్య, అద్దేపల్లి బ్రహ్మాజీ,బొక్కా వెంకట్రావు,పోసిన వీరేశు ,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కోట నియోజకవర్గాలో నాలుగు కోట్లకు పైగా బకాయి బిల్లులు త్వరలో విడుదల

# ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

## నాయకులు కార్యకర్తల పెండింగ్ బిల్లులన్నీ త్వరలోనే విడుదల

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 16 లక్కవరపుకోట:-**
శనివారం లక్కవరపుకోటలో గల నా క్యాంపు కార్యాలయం నందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎస్ కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలిపారు...
ఎమ్మెల్యే మాట్లాడుతూ "
గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు చేసిన %చీ=+ూ% వర్క్స్,మిని గోకులాల బిల్లులు, ఎస్డబ్ల్యూపీసీ బిల్లులు, స్మశాన వాటిక బిల్లులు, కాంపౌండ్ వాల్స్ కావొచ్చు... రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచెయ్యాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి కక్షకట్టారని తెలిపారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలాలు, గ్రామాల వారీగా పెండింగ్ బిల్లులు లిస్ట్ ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని... గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులందరు ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో 2014-19 మధ్య పెండింగ్ బిల్లుల లబ్ధిదారుల వివరాలు సరి చేసుకోవాలని చెప్పడంతో ఈ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు... నియోజవర్గంలో గల ఐదు మండలాలకు సంబంధించి మినీ గోకులం బిల్లులు ఎల్.కోట మండలంలో 68 లక్షల రూపాయలు, వేపాడ మండలంలో 27 లక్షల రూపాయలు, జామి మండలంలో 14 లక్షల రూపాయలు, కొత్తవలస మండలంలో 27 లక్షల రూపాయలు, ఎస్ కోట మండలంలో 15 లక్షల రూపాయలు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు త్వరలోనే నిధులు విడుదల చేస్తారని తెలిపారు... అదేవిధంగా కాంట్రాక్టర్ బిల్లులు రూపంలో ఎల్.కోట మండలంలో 35 లక్షలు, వేపాడలో 23 లక్షలు, జామిలో 35 లక్షలు, కొత్తవలసలో 91లక్షలు, ఎస్.కోటలో 28 లక్షల రూపాయల నిధులు త్వరలో మంజూరు చేస్తారని తెలిపారు...ఎస్.కోట నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు సంబందించి సుమారు నాలుగు కోట్లకు



పైగా నిధులను చంద్రబాబు నాయుడు పైగా నిధులను చంద్రబాబు నాయుడు గారు పవన్ కళ్యాణ్ గారు త్వరలోనే వదిలేస్తున్నందున వారికి పెద్ద మనసుతో ఇస్తున్నందున వారికి మన నియోజకవర్గం తరపునకృతజ్ఞతలు తెలుపుదామన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి సంక్షేమ బోర్డు చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, డీఈ స్వామి నాయుడు, ఐదు మండలాల ఎపిఓలు మరియు ఇతర అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు

### కోట్ల విజయభాస్కర్ రెడ్డి 105వ జయంతి వేడుకలు

**ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ ఆగస్టు 16 ఎల్లో సింగం**
డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు గౌరవనీయులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి 105వ జయంతిను పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మహానేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రజాసేవా స్ఫూర్తి తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తుంది. ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావం ఎప్పటికీ చిరస్మరణీయమే. రక్తదానం ఒక మహత్తరమైన సేవ. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయుక్తం అవుతాయి" అని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి



పేర్కొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుమోర్ల రాంబాబు

**ఆగస్టు :16ఎల్లో సింగం న్యూస్**
కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ని నిలబెట్టుకుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు తెలిపారు. శ్రీ శక్తి పథకం ప్రారంభమైన సందర్భంగా శనివారం చల్లపల్లి బస్ స్టాండ్ లో టీడీపీ నాయకులు ప్రయాణికులతో మాట్లాడారు... ఫ్రీ బస్ పథకం





వల్ల మహిళలకు కలిగే ఆర్థిక ప్రయోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి , ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ , డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ , కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మోర్ల శివ, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి , ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, కూటమి నాయకులు బావిశెట్టి కనకదుర్గ , కోట పద్మావతి , దిన్షా నజరానా , తాతా ప్రదీప్ , మేడికొండ రవిబాబు, కోటా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు డీ. పి. టి మరియు టి. డీ టీకాల ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం





**వాయల్పాడు ఎల్లో సింగం**
పిల్లల ఆరోగ్యం కోసం డీ. పి. టి మరియు టి. డీ వ్యాక్సిన్లు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకుందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీఅన్నారు. ఆయన శనివారం మండలం లోని మురెవండ్ల పల్లి గ్రామం లో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక టీకాల క్యాంపు లపై ప్రజలకు అవగాహన కల్పించారు. టీకాలు వేయడానికి ఈనెల 18 నుండి 23 వరకు అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల లలో 5సంవత్సరాలనుండి నుండి 7సంవత్సరాల లోపు పిల్లలకు డీ. పి. టి వ్యాక్సిన్ (ధనుర్వాతం,కొరింత దగ్గు, క%శీ%టసర్పి వ్యాధులు)మరియు 10సంవత్సరాల పిల్లలకు మరియు 16సంవత్సరాల పిల్లలకు టి. డీ. వ్యాక్సిన్ (ధనుర్వాతం, కంటసర్పి )లను ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ముక్యంగా ధనువాతం, కొరింత దగ్గు,కంఠసర్పి ఈ మూడు వ్యాధులు బాక్టీరియల ద్వారా వస్తాయి మరియు ప్రమాదకరమైనవి. పిల్లల లో అనారోగ్యపరిస్థితులను, మరణాలను తగ్గించడానికి పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాదారణ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం లో పిల్లలు ఇళ్ల దగ్గర లభించడం వీలుకానందున మనం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేక పోవుచున్నాము. పై పేర్కొన్న వయసు లోని పిల్లలు పాఠశాలలలో అందుబాటులో ఉంటారు. వ్యాక్సిన్ ఇచ్చు తేదీ వివరాలు పిల్లల తల్లిదండ్రులకు లేక సంరక్షణ చేయు వారికి ముందే తెలుపడము జరుగుతుంది. కావున పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మరియు ఈ ప్రత్యేక టీకాల కార్యక్రమం విజయవంతం చేయాలని తద్వారా మన మండలం లో దనుర్వాతం, కొరింత దగ్గు, కంఠసర్పి వ్యాధులు వల్ల పిల్లలలో సంభవించు అనారోగ్య పరిస్థితులు, మరణాల నియంత్రణ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో , సి. హెచ్. ఓ. పుష్ప ఏ. ఎన్. ఎమ్.అనసూయ, ఆశాకార్యకర్తలు సుబ్బలక్ష్మి, శ్యామల

# వల్లభాయ్ పటేల్,గౌతులచ్చన్నలు మార్గ దర్శక నేతలు అన్న కోటప్రోలు కృష్ణ



వల్లభాయ్ పటేల్, గౌతులచ్చన్నలు మార్గ దర్శక నేతలు అన్న కోటప్రోలు కృష్ణ ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు ...పీడత ప్రజల అభ్యున్నతికి తుది శ్వాస వరకు ఉద్యమించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ముదినేపల్లి మండల బిజెపి నాయకులు వారికి ఘనంగా నివాళులు అర్పించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక నేత గౌతు లచ్చన్న అని,ఆయన జీవితాంతం పీడత ,తాడిత ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని,విద్యావ్యాప్తికి అవిరళ కృషి జరిపారని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక విడత ఎమ్మెల్సీగా ,మంత్రిగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారు. చివరి నిమిషం వరకు సాధారణ జీవితం గడిపారు అని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా కూటమి ప్రభుత్వం ఏటా జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం చాలా ఆనందించదగిన విషయమని కోటప్రోలు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటప్రోలు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు,సత్యవోలు నాగలక్ష్మి, కొల్లిపర నాగరాజు , వత్తుమిల్లి ప్రసాద్, అడుసుమిల్లి సాయి, మొవ్వ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు

# అనంతపురంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- కలెక్టరేట్ లో అధికారికంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్**

**- ఈడిగ కులస్థులకు మద్యంషాపులు, బార్లలో 10శాతం రిజర్వేషన్ ఇచ్చాం**

**- నా గెలుపు కోసం కష్టపడ్డ ఈడిగ కులస్థుల్ని మరువలేను.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం నగరంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్లో తొలిసారిగా అధికారికంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, ఈడిగ కులస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ గౌతు లచ్చన్న పాత్ర చాలా కీలకమని.. ఆయన పోరాట పటిమ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. ఎమ్మెల్యే గౌత శిరీషతో పాటు తాము కూడా విజ్ఞప్తి చేశామన్నారు. ప్రభుత్వం ఈసారి అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్ లో అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనంతపురంలో ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించమన్నారు. ఈ విగ్రహ ఏర్పాటును నా బాధ్యతగా తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈడిగ కులస్తులకు మద్యం దుకాణాలు, బార్లలో 10శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో మద్యం దుకాణాలు ఎలా నిర్వహించారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. అలాగే కల్లు దుకాణాలకు లైసెన్స్ కావాలని కొందరు ఈడిగ కులస్తులు కోరారని.. దీనిని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈడిగ గౌడ శెట్టిబలిజ శ్రీశయన యాత కులస్తులకు సంబంధించిన ఐదు ఎకరాల స్థలం అన్యాక్రాంతం అవుతోందని తన దృష్టికి తీసుకొచ్చారని..దీనిని సంరక్షించే బాధ్యత నాది అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈడిగ కులస్తులు నిర్ణయించిన ప్రకారం ఆ స్థలం విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. బీసీ భవన్ కు ఇప్పటికే 40 సెంట్లు కేటాయించారని.. ఇందుకు సంబంధించి త్వరలోనే ప్రకటన ఉంటుందని తెలిపారు. తన గెలుపులో ఈడిగ కులస్తుల పాత్ర ఎంతో ఉందని.. వారిని ఎప్పటికీ నేను మరువలేనని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోల, జిల్లా వెనుకబడిన తరగతుల



సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈ డి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికారిక సభ్యులు వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాగభూషణం, రామకృష్ణ, నారాయణస్వామి, లాలెప్ప, గోపాల్, జగదీష్, ఈశ్వరయ్య, వెంకటేష్, నాగేశ్వరరావు, జల్లిపల్లి చంద్ర, సురేంద్ర, ఆదినారాయణ, శివకుమార్, రామ్మోహన్, రాజు, విశ్వనాథ్, మనోహర్, విజయ్, తరుణ్, శ్రీనివాస్, హేమంత్, నాగభూషణ, గంగాధర, ప్రసాద్, లక్ష్మీనారాయణ, మారుతి, సుధాకర్, హరి, వివేక్, శ్రీకాంత్, రమేష్, జయప్ప, లక్ష్మీనారాయణ, రాము, రాజేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డివిజన్ పరిధిలో ని వినాయక మండపల కమిటీ వారికి

## దిశా నిర్దేశలు జారీ చేసిన కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్..

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 16 ఎల్లో సింగం ప్రతినిధి:
జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వినాయక మండపల కమిటీ వారిని నేడు 1 వ పట్టణ పోలీసులు స్టేషన్ కి ఆహ్వానించిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్.. డీఎస్పీ మాట్లాడుతూ....ఈ 27 న వినాయక చవితి పండగ ఉన్నందున ముందస్తుగా వాడ వాడ లో పెట్టె వినాయకుడి మండలను, మండపం పెట్టడనికి తీసుకోవాల్సిన తాగు జాగ్రత్తలు, అనుమతులను, మండపల వద్ద పాటించే నియమ నిబంధాలను కమిటీ వారికీ తెలియచేసారు. మండపాలు రోడ్ ఆక్రమించి పెట్టవద్దని,మండపాల వద్ద సౌండ్ ని పూజ సమయం లో మాత్రమే తక్కువ శబ్దం వచ్చే విదంగా చూడాలి.
మండపల వద్ద డి జె సౌండ్ సిస్టం,గనీ మద్యం సేవించడం గని,మండపల వద్ద ఎటువంటి అల్లర్లు జరిగిన, అవంచినియా సంఘటనలు జరిగిన కమిటీ వారిదే పూర్తి బాధ్యత వహించాలి.వారి పై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకోవాల్సివుంటుంది. వినాయకుడి ఊరేగింపు లో మద్యం సేవించి డి జె సౌండ్ బాక్స్ లతో నృత్యాలు చేస్తూ ట్రాఫిక్ నియమ నిభందనాలు పాటించక పోయిన కమిటీ బాధ్యత వహించాలి. మండపాల వద్ద ఎవరో ఒకరు ఉండాలి %ఖీఅతీవ ఖఎఎఅనవత్ం% జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.భక్తి శ్రద్దలతో నవరాత్రులు జరుపకోవాలి.ముందస్తుగా ఏ రోజు నిమజ్జనం చేస్తారో తెలియజేయాలి. దాని వాళ్ళ నిమజ్జనం ప్రాంతం లో సరైన బందోబస్త్ నిర్వహించడం జరుగుతుంది.
ఏదేని గొడవ జరిగే అవకాశం ఉంటే %ణఋఖ్రీ% 100 కి కాల్ చేయండి. గొడవలు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలి.నిమజ్జనం రోజున క్రాకర్స్ ని ఉపయోగించారాదు. దాని వాళ్ళ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాము.ఈ కార్యక్రమం లో 1 వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3 టౌన్



సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ , చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రమణారెడ్డి, %ూ×% రవి, ఎస్ ఐ రాకేష్,ఎస్ ఐ విజయ, ఎస్ ఐ బేగ్ పాల్గొన్నారు.

# ఇందుకూరుగ్రామంలో, మూగజీవి (గేదె )పై విషసర్పం దాడి అందుబాటులో లేని పశువుల డాక్టర్

దేవీపట్నం ఆగస్టు 16 (ఎల్లో సింగం ప్రతినిధి)
మండలంలోని, ఇందుకురికి గ్రామంలో ఉమ్మి అప్పలరాజు అనే రైతుకి సంబంధించిన గేదెను ఉదయం తెలియని విష సర్పం ముట్టుకోవడం జరిగింది, అది గమనించిన రైతు కొంతమంది గ్రామస్తుల సహాయంతో, సంబంధిత ఎంపీడీవో ఫోన్ లోని సంప్రదించగా, వారు కూడా ఇందుకూరుపేట సంబంధించిన పశువుల హాస్పిటల్ సిబ్బంది, ఆ ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎటువంటి ఫలితం లేకపోయింది. అలాగే రైతు అప్పలరాజు, వారి కుమారుడి సహాయంతో, ఇందుకురిపేట పశువుల హాస్పిటల్ వద్దకు తమ గేదెను అది కష్టం మీద తీసుకు వెళ్ళగా, పశువుల హాస్పిటల్ నందు ఎవరు సిబ్బంది లేకపోగా, చూసిచూసి తమ గేదె కు ఏ ప్రాణాపాయం జరుగుతుందనేసి, కంగారుతో మరలా వెంటనే ఇంటి వద్దకు తీసుకువచ్చారు, కానీ అప్పటికే గేద, స్పృహ లేకుండా పడిపోయింది. ప్రస్తుతం మూగ జీవి ప్రాణాపాయ స్థితిలో ఉంది సరైన సమయంలో మూగజీవికి వైద్యం అంది ఉంటే తమ గేది మాకు దక్కేదనేసి, రైతు ఆవేదన చెందుతున్నాడు, సుమారు 40000, 50వేల రూపాయలు విలువగల తమ గేదెను చూస్తూ చూస్తూ చంపుకున్నానని, కన్నీరు మున్నీరవుతున్నారు,అలాగే గ్రామస్తులు,యలగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చాలాకాలంగా ఇందుకూరుపేట పశువుల హాస్పిటల్ నందు, ఎటువంటి డాక్టర్స్ గాని హెల్పర్స్ గాని హాస్పిటల్లో అందుబాటులో ఉండటం లేదనేసి, గతంలో కూడా అధికారులకు, అలాగే



సర్వసభ్య సమావేశాలలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనేసి, అయినా ఇప్పటి కూడా పశువుల హాస్పిటల్ లో సిబ్బంది కరువు అవడంతో, మూగజీవాలను కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇందుకూరుపేట పశు వుల హాస్పిటల్ నందు డాక్టర్స్ హెల్పర్స్, ప్రస్తుత సీజన్లో పశువులకు అనేకమైనటువంటి వ్యాధులు సంక్రమించే సమయం కనుక హాస్పిటల్ నందు సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరుతున్నారు, అప్పలరాజు అనే రైతు గేదెను, ప్రాణాలతో రక్షించుకోవాలని, దుర్గాప్రసాద్, సీంబోతుల వీర వెంకట సత్యనారాయణ, కోనా నాగు, ఊట్ల చెంచా రెడ్డి తదితరులు గ్రామస్తులు సహయంగా ఉన్నారు.మరియు అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని ఆ రైతుకి తగిన న్యాయం చేయాలని పత్రిక ముఖంగా కోరుతా ఉన్నారు.

# గ్రామాలలో ఆర్ఎంపీ డాక్టర్ ఆగడాలు

కుప్పం రూరల్ ఆగస్టు 16/ ( ఏల్లో సింగం )
కుప్పం మండలం వేపూరు మిట్టపల్లి పంచాయతీ ఆవులనత్తం గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ వడివేలు ఎటువంటి బోర్డు లేని క్లినిక్ నడుపుతూ ఇష్టానుసారంగా ప్రాథమికచికిత్సకు మించి పోయి సెలైన్లు ,ఇంజక్షన్లు వేయడంజరుగుతున్నది. అది గమనించిన పాత్రికేయులు అతనిని అడిగితే గత 30 సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో కొనసాగుతు న్నాను. నన్ను ఎవ్వరు ఇప్పటివరకు ఎమి అడగలేదు మీరు నన్ను అడుగుతున్నారా ? నాకు ఇష్టం వచ్చినట్లు నేను వైద్యం చేస్తాను. అడగడానికి మీరు ఎవ్వరు అని దురుసుగా ప్రవర్తిస్తూ మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి బయటికీ వెళ్లండి అన్నాడు. తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చి విచ్చలవిడిగా గ్రామీణ ప్రాంతంలోని కొంతమందిని గుప్పెట్లో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టి వైద్యం పేరుతో అనేక విధాలుగా దోచుకుంటున్న ఇలాంటి ఆర్ఎంపీ డాక్టర్ల మీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.



# భావితరాలకు స్ఫూర్తి.. గౌతు లచ్చన్న - శాసనసభ్యులు బోనెల విజయచంద్ర



**పార్వతీపురం మన్యం జిల్లా, ఆగస్టు16, ఎల్లో సింగం:** భావితరాలకు స్ఫూర్తిదాయకం సర్ధార్ గౌతు లచ్చన్న అని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్ధార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త డా.సర్ధార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాదంతో అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. హరిజన సేవా సంఘాన్ని స్థాపించి, వారి కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశాడని తెలిపారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అఖిల భారత కిసాన్ సభను నిర్వహించిన ఘనత ఆయనిదేనని తెలిపారు.రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలవడమే కాకుండా రైతుల హక్కులను కాపాడటానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి ఇ.అప్పన్న, జిల్లా శాలివాహన కుమ్మరి సంఘ ప్రధాన కార్యదర్శి ఉరిటి యాదవ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలుతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన

## మహానేత వాజ్ పేయ్ అన్న కోటపోలు కృష్ణ



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

విప్లవాత్మక నిర్ణయాలుతొ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానేత వాజ్ పేయ్ అన్న కోటపోలు కృష్ణలి పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యంతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడు “భారత రత్న “ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా బిజెపి ముదినేపల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల బిజెపి నాయకులు నివాళులు అర్పించారు.

కొబ్బరి నీరు లాంటి సుమదురమైన పలుకలు,అందరిని కలుపుకుని వెళ్లే తత్వం,బహు ముఖ ప్రజ్ఞాశాలి,ఎవరిని నొప్పించిన నైజం, సమైక్యంగా సాగాలనే తపన, ప్రతి అడుగులోనూ పార్టీ ముద్ర, అధికారులకు స్వేచ్ఛ, అద్వితీయమైన పరిపాలనా దక్షత,అద్భుతమైన విదేశాంగ విధానం, దేశం గర్వించదగ్గ ఉత్తమ పార్లమెంటేరియన్ ... ఈ సుగుణాలకు చిరునామా అజాత శత్రువు “భారత రత్న” మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పేయి అని,వాజ్ పేయి జీవితం ఆసాంతం నైతికత, నిస్వార్థ ఆలోచనలకు పట్టం కట్టారు,పదవి కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం జీవితాన్ని ధార పోసిన పరమ దేశ భక్తుడు అని,ఈనాటి యువతరానికి వాజ్ పేయి ఆదర్శం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటప్రోలు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, సత్యవోలు నాగలక్ష్మి, కొల్లిపర నాగరాజు , వత్తుమిల్లి ప్రసాద్, అడుసుమిల్లి సాయి, మొవ్వ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు

# వెదురారణ్యం పార్కు”ను ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

**చిత్తూరు ఆగస్టు 16 ఎల్లో సింగం**

చిత్తూరు నగర ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు చిత్తూరు, వేలూరు రోడ్డు, కలెక్టరేట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన “వెదురారణ్యం పార్కు” నుచిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై..,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్. మనోహర్ ,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలతతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రకృతి పరిరక్షణలో భాగంగా పార్కులో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం మొక్కలను నాటారు. నూతనంగా తీర్చిదిద్దిన వెదురారణ్యం పార్కు” పరిసరాలను పరిశీలించారు. కాసేపు ప్రకృతి ఒడిలో గడపారు.



# సీఎం భద్రతా అధికారి ఎస్‌పి చెన్నుపాటి భద్రయ్యకు

## రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పథకం

**అమరావతి, ఆగష్టు 16:ఎల్లో సింగం**

పోలీసు శాఖలో విశిష్టమైన సేవలు అందించి, భద్రతా విధుల్లో అద్భుత ప్రతిభ చాటిన ఎస్‌పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ లభించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కేంద్ర హెూంశాఖ శౌర్య సేవా పతకాలను ప్రధానం చేయగా, రాష్ట్రానికి చెందిన ఇద్దరు అధికారుల్లో భద్రయ్య ఒకరు. గత పదేళ్లలో ఎనిమిది సంవత్సరాలు వరుసగా అత్యున్నత సేవలకుగాను గుర్తింపు పొందిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత భద్రతా ముఖ్య అధికారి హెూదాలో కొనసాగుతున్నారు.ప్రకాశం జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామం లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచలంచలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే



చిన్నవాడు.స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య సున్నితమైన, అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామం లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచలంచలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే చిన్నవాడు.స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య 1991లో పోలీసు శాఖలో చేరి, సున్నితమైన, సంక్లిష్టమైన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో కీలక బాధ్యతలు, పుష్కరాలు, రాజధాని అమరావతి శంఖుస్థాపన, అంతర్జాతీయ సదస్సులు, బాంబు నిర్వీర్యం వంటి విభాగాల్లో ప్రతిభ చాటారు. అమెరికా, యుపి రాష్ట్రాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో చాంపియన్‌గా నిలిచి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. భద్రయ్య గౌరవానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

# “ ప్రజా దర్బార్ “ నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**పార్వతీపురం మన్యం జిల్లా, ఆగస్టు 16 , ఎల్లో సింగం:**

ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నియెజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**విజయవాడ: ఆగస్టు: 16: ఎల్లో సింగం న్యూస్**

మచిలీపట్నంలో నివసి స్తున్న57 సంవత్స రాల వయస్సు గల సిద్ధమయ్య, గుండె ఆపరేషన్ కొరకు విజయవాడ లో గల ప్రైవేట్ హాస్పిటల్ చేరారు. వీరికి 4 యూనిట్ %ూదీ% పాజిటివ్ రక్తం అవసరమైనది. సిద్ధమయ్య కుటుంబం సభ్యులు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా, కూచిపూడి మండలం, కూచిపూడి కి చెందిన శామ్యూల్ 13 వ సారినాగాయలంక నుండి చిట్టా మణికంఠ 7 వ సారి రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. వాళ్ల గ్రామాలు నుండి వెంటనే విజయవాడ వెళ్ళి రక్తదానం చేసివచ్చారు. కేవలం అడిగిన వెంటనే ఐదు నిమిషాల కాలవ్యవధిలోనే రక్తదాతను సిద్ధం చేసిన మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ ను మరియు రక్తదాతలు శామ్యూల్ %ు% మనీ లను సిద్ధమయ్య కుటుంబ సభ్యులు అభినందించారు...

# ఆడికృతిక బ్రహ్మోత్సవాలు

**- కనీ విని ఎరుగని రీతిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు**

**- భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దగ్గరుండి కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని**

**-భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, లడ్డు , అన్న దానం కార్యక్రమాలను కూటమి ప్రభుత్వ నాయకులు ఆలయ అధికారులతో దగ్గరుండి చేసిన ఎమ్మెల్యే**

**-విద్యుత్ దీపాలంకరణతో, వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు**





పాకాల ఆగస్టు 16 ఎల్లో సింగం

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం ఊట్లవారిపల్లి ఆనంద గిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృతక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక శ్రద్ధ వహించారు. భక్తులకు త్వరితగతిన దర్శనభాగ్యం కలిగేలా వారికి త్రాగునీరు, భోజనవసతి , లడ్డు ప్రసాదాల వితరణను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో, అధికారులతో కలిసి దగ్గరుండి చేశారు. వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల చర్యలను అధికారులతో కలిసి చేపట్టారు. ఆలయ పరిసరాలు శానిటేషన్, ప్రత్యేక వైద్య సిబ్బంది, పోలీసు యంత్రాంగంతో భద్రతా పరిచర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలంకరణతో, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్నజయంతి వేడుకలు





చల్లపల్లి ఆగస్టు :16 : ఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఆయన చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ నాయకులు మోర్ల ప్రసాదు, మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి , ఉప సర్పంచ్ మమ్మునేని నాని , డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి రావి చిట్టి, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మోర్ల శివ, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న , చల్లపల్లి సహకార సంఘ పర్సన్ వేముల హరికృష్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, వార్డ్ నెంబర్ షేక్ సిలార్, లాయర్ మురళి, వేముల శేషగిరిరావు , తాతా ప్రదీప్ , జన్ను నాంచారయ్య, మేడికొండ రవిబాబు, పైడి పాముల రాజేంద్ర , యూనిట్ ఇంచార్జ్ పటాన్ జిలాని , బెల్లంకొండ పోతురాజు, అనగాని నాగేశ్వరరావు, బావిశెట్టి కనకదుర్గ , కోట పద్మావతి , జిన్నా నజరానా , కోట సత్యం, వెంకటేశ్వరరావు, మోర్ల రాధాకృష్ణ, రమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహరాయ సహకార సొసైటీ బ్యాంకు నందు ఘనంగా జండా వందన కార్యక్రమం




ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్

ఏలూరు జిల్లా ముదినేపల్లి లక్ష్మీనరసింహరాయ సహకార సొసైటీ బ్యాంకు నందు ఘనంగా జండా వందన కార్యక్రమం ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో లక్ష్మి నరసింహ రాయ సహకార సొసైటీ బ్యాంకు నందు నూతన చైర్మన్,డైరెక్టర్స్ పాలకవర్గం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ బొప్పన నరసింహారావు,డైరెక్టర్ పల్లపోతు ప్రసాద్ తెలుగు దేశం పార్టీ నాయకులు,సొసైటీ ఉద్యోగ సిబ్బంది సమక్షంలో జెండావందనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బి.జే.పీ.పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు పాల్గొన్నారు ఎందరో మహానుభావుల త్యాగఫలం చేసారని బ్రిటీష్ పరిపాలన చేరనుండి బానిసబ్రతుకులకు చేరామగీతం పాడి భారతదేశం లో కులమతాలకు అతీతంగా స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కల్పించారని ఈ జాతీయ జెండా కార్యక్రమం నా చేతులమీదుగా నిర్వహించటం ఆనందం గా ఉందని,సొసైటీ చైర్మన్ బొప్పన నరసింహారావు అన్నారు

## ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలి.. లేకపోతే ఉద్యమం ఉధృతం ఎం.ఎ.బేబీ





దేవీపట్నం ఆగస్టు 16(ఎల్లో సింగం ప్రతినిధి):

పోలవరం ముంపు ప్రజల కోసం నిర్మించిన పునరావాస కాలనీలలో వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, తక్షణమే చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం ఆల్ ఇండియా సెక్రెటరీ ఎం.ఎ.బేబీ హెచ్చరించారు. శనివారం తాళ్లూరు, నాగులపల్లి పునరావాస కాలనీలో ఎం.ఎ.బేబీ పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ %౦%. వేల కుటుంబాలు పోలవరం ప్రాజెక్టు కారణంగా మునిగిపోతున్నాయన్నారు. నిర్వాసితుల్లో 85 శాతం మంది ఆదివాసీలు ఉన్నారని తెలిపారు. పోలవరం నిర్వాసితులందరికీ గౌరవప్రదమైన పునరావాసం కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని, కానీ సుదీర్ఘకాలంగా పూర్తి నిర్లక్ష్యం జరిగినట్లు స్పష్టమవుతుందని అన్నారు. నిర్మాణాల్లో నాణ్యత లోపం కారణంగా వర్షాలకు స్లాబులు నుంచి నీళ్లు కారిపోతున్నాయని, మరుగుదొడ్లు కూడా సక్రమంగా నిర్మించలేదని, తాగునీటి సౌకర్యము పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఉపాధి కోసం ప్రతిరోజు 30 నుంచి 40 కిలోమీటర్లు నడకన వెళ్లాల్సిన దుస్థితి ఇక్కడి ప్రజలకు నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు అని అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస గృహాలకు అర్హులైనవారు సైతం దూరమయ్యారని వివరించారు. వీటన్నిటినీ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇప్పటికే ఆందోళన రూపంలో ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిందని, ఇప్పటికైనా తక్షణమే బాధ్యతాయుతంగా ప్రభుత్వం స్పందించాలని బేబీ డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ %౦%. పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టంను అమలు చేయడంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.55 వేల కోట్లు కాగా, ప్రజల పునరావాసానికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేయాల్సింది ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులతో కూడిన పునరావాసం కల్పించాల్సిన బాధ్యతను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు . తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పరిశీలిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. ప్రజల సమస్యలు విన్నవించుకునేందుకు నోడల్ అధికారి సైతం అందుబాటులో లేరని చెప్పారు. ఈ నేపథ్యంలో పోలవరం నిర్వాసితులు జీవచ్ఛవాల్లా బతుకుతున్నారని అసహనాన్ని వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం కార్యదర్శి బి.కిరణ్, తూర్పుగోదావరి జిల్లా సిపిఎం కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు లోతా.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు గౌతు లచ్చన్న - స్వాతంత్ర్య సమరయోధుడు

**- మొట్టమొదట బీసీ గణనకు శ్రీకరం చుట్టిన మహోన్నత వ్యక్తి**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , - చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్**

**- సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకం**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**- వచ్చే ఏడాది నాటికి ఇరువారంలో సర్దార్ గౌతు లచ్చన్న పేరుతో కమ్యూనిటీ హాల్ ఎన్ని ఇస్తామన్న ప్రజాప్రతినిధులు**

చిత్తూరు, ఆగస్టు 16 ఎల్లో సింగం

స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆధునిక యుగానికిస్ఫూర్తిదాయకమని, ఆమహోన్నత వ్యక్తి అందరు వాడని. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను శనివారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ముఖ్య అతిథిగా హాజరు కాగా,చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పుష్పాలు సమర్పించారు.అలాగే ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. బీసీ కులాలను మొట్టమొదట గణన చేసిన వ్యక్తిసర్దార్ గౌతు లచ్చన్న అన్నారు.1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారనీ.,. చిన్ననాటి నుంచే సామాజికచైతన్యంకలిగి స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొనేవారని తెలియజేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో కూడా భాగస్వామి మయ్యారని,.. బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో పాటు8 అనేక సార్లు జైలు జీవితం అనుభవించారనీ గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలందించి ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేశారని తెలిపారు.పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలందించి ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేశారని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈ రోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయన్నారు.

చిత్తూరు నగరంలోని ఇరువారంలో వచ్చే సంవత్సరం లోపు కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మస్తామని తెలియజేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



మాట్లాడుతూ..స్వాతంత్ర్యోద్యమం,జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాటస్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి వరుసలో ముందు ఉండాలని తెలిపారు . ప్రజా సంక్షేమాన్ని కోరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బలహీనవర్గాలకి అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ప్రగతి పదంలో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, మొదలియార్అధ్యక్షులు త్యాగరాజన్, సి ఆర్ రాజన్, బీసీ సంక్షేమ అధికారులు రుబ్బాని, బీసీ లీడర్లు, అంతకు మునుపు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జివిఆర్ సిహెచ్ పి మరియు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 ( ఎల్లో సింగం )

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు.దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని ఉదయం జే.వి.ఆర్ సి.హెచ్.పి లోని ఉద్యోగులకు మరియు సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ తేదీ.12.08.2025 నుండి 14.08.2025 వరకు మరియు 16.08.2025. 18.08.2025 రోజులలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా ఈరోజు ఉదయం జే.వి.ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు




తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది.అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం(పర్సనల్)జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఈ%డ%ఎం) కే సోమశేఖర్ రావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, వివిధ విభాగాల అధిపతులు, ఇతర ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## అరకు పార్లమెంట్ సమస్యలు, గిరిజన సహకార సంస్థ సమస్యలపై నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం ఆగస్టు 16 (ఎల్లో సింగం ప్రతినిధి)



:రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని శనివారం మర్యాద పూర్వకంగా విజయవాడ ఉండవల్లి నివాసంలో కలిసి నూతన గిరిజన సహకార సంస్థ యొక్క గిఫ్ట్ ప్యాక్ ను అందించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజనులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలు, రహదారి, విద్య, ఆరోగ్య రంగాల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై సమగ్రంగా వివరించారు. అలాగే గిరిజన సహకార సంస్థ పనితీరు, సహకార సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, గిరిజన సహకార సంస్థ లో నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన రైతులు మరియు మహిళా సంఘాలకు అవసరమైన మద్దతు అంశాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

## విద్యార్థులు ఎదుర్కొనే సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆగస్టు 16 ( ఎల్లో సింగం )

జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ లలో చదువుకొనే విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సంక్షేమ అధికారులు దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద నాగక్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని , వర్షాకాలం అయినందువలన దోమలు అధికంగా ఉంటాయని వాటి ద్వారా విద్యార్థులకు అనేక విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వస్తున్నాయని , కలుషిత ఆహారం తినడం కారణంగా టైఫాయిడ్ వచ్చి విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. విద్యార్థులు స్నానికి ఉపయోగించే రోజువారీ నీరు కలుషితం అవ్వడం కారణంగా విద్యార్థులు అనేక చర్మ సంబంధిత వ్యాధులకు



గురవుతున్నారు అని వారు అన్నారు. విద్యార్థులు ఉపయోగించే నీటి ట్యాంక్ లను పరిశుభ్రంగా ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జ్వరాల బారిన పడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విష జ్వరాల బారిన పడిన విద్యార్థుల కేసులు అనేకంగా నమోదు అవుతున్నాయి అయిన కూడా సంక్షేమ అధికారులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రిషి , అరవింద్ , నిఖిల్ , సంతోష్ , నాగరాజు , నాగచైతన్య పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 16 ఎల్లో సింగం ప్రతినిధి :




సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం జనరల్ సెక్రెటరీ మడిపల్లి కరుణాకర్ అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 22న చేపట్టే చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు..

# శ్రీకృష్ణుడి బోధనలు అనుసరణీయం..ఎమ్మెల్యే దగ్గుపాటి

**- అరవింద్ నగర్ లో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**

**- శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దగ్గుపాటి**

**- భగవద్గీతలో కృష్ణుడు చూపిన మార్గమే.. జీవిత పరమార్థం**

శ్రీకృష్ణుడి బోధనలు విశ్వమంతటికీ అనుసరణీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అరవింద్ నగర్ లో కృష్ణ భక్తులు ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన సందర్శించారు. అక్కడ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికత, భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి అవతారం ఎంతో మహోన్నతమైనదని.. అందులో నుంచి స్ఫూర్తి పొందే అంశాలు చాలా ఉన్నాయన్నారు. భక్తి, ప్రేమ, శాంతి, సత్యం, సహనం వంటి విలువలను పెంపొందించుకోవాలన్నారు. భగవద్గీతలో కృష్ణుడు బోధించిన మార్గంలో ధర్మం, కర్మ, జ్ఞానం, భక్తి ఉన్నాయన్నారు. ఇవి జీవితాన్ని మెరుగుపరచడానికి, జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు పరిష్కారాలను సూచిస్తాయన్నారు. ఆయన బోధనలు కేవలం మతపరమైనవి మాత్రమే కాకుండా, నైతికత, సామాజిక, వ్యక్తిగత జీవితానికి కూడా మార్గదర్శకాలుగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లికార్జున, ఇందిరమ్మ, చంద్రకళ, చంద్రశేఖర్, జయప్రకాష్, జస్వంత్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



### ఇందుకూరు శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో

## అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**దేవీపట్నం ఆగస్టు 16(ఎల్లో సింగం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. శ్రీకృష్ణ యాదవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపారు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడనీ వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడనీ అంతే కాకుండా గోప బాలకుడిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించారనీ కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు అని అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామస్తులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమం లో శ్రీకృష్ణ యాదవ్ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు, యువత మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 16 ఎల్లో సింగం ప్రతినిధి :** అశ్వారావుపేట నియోజకవర్గం, ఎర్రగుంట మండలం,జానకిపురం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాగాసీతారాములును, వల్లపు.యాకయ్య ను శాలువాతో సన్మానించి సత్కరించారు. కృష్ణాష్టమి సందర్భముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన సెక్రెటరీ వల్లపు.యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల.సాంబయ్య యాదవ్, పాల్వంచ టౌన్ సెక్రెటరీ మారుతి శ్రీనివాస్ యాదవ్,యాదవసంఘ నాయకులు అమడగానీ.జయ ప్రకాష్, బొబ్బల. వెంకట్ యాదవ్ జల్లారపు.సాయిచందు, చంటి,మరియు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏం.ఎల్.ఏ. కామినేని అదేశాలతొ దిగ్విజయంగా ఆగష్టు15,16తేది కార్యక్రమాలు పూర్తిచేసారన్న కోటప్రోలు కృష్ణ



**ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

ఏలూరు జిల్లా ముదినేపల్లి::: ఏం.ఎల్.ఏ. కామినేని అదేశాలతొ దిగ్విజయంగా ఆగష్టు15,16తేది కార్యక్రమాలు పూర్తిచేసారన్న కోటప్రోలు కృష్ణ కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ. డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలను అనుసరిస్తూ ముదినేపల్లి మండలంలో భారతదేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతిగ్రామం లోనూ హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నుండి తీరంగా ర్యాలీలు, నిర్వహించారని,ఆగష్టు 15 వతారీకున ముదినేపల్లి లోని ఆటోనగర్ లో గల బి.జే.పీ.పార్టీ కార్యాలయంలొ జాతీయ జండావందనం కార్యక్రమం నిర్వహించామని, ముదినేపల్లి మండలాధ్యక్ష్యురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యములోమండల బి.జే.పీ. పార్టీ కుటుంబ సభ్యులు జట్టు,జట్టుగా పాల్గొనిఆగష్టు15వ తారీకున వారి వారి పరిసరాలలోని కార్యక్రమాలలొ పాల్గొన్నారని ,ఆగష్టు 16వతారీకున భారత రత్నం మాజీ ప్రధాని వాజ్ పేయ్ వర్ధంతి కార్యక్రమంని ముదినేపల్లి ఆటో నగర్ పార్టీ కార్యాలయం నిర్వహించామని,తదుపరి గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి,హిందూమతానికి ఆదర్శంగానూ,శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భముగా భగవతగీత విశిష్టతని తెలియచేసామని, నితి,నిజాయితీ,పట్టుదలతో ప్రజాస్వామ్య బద్ధముగా మనకి మార్గదర్శకులుగా కామినేని శ్రీనివాస్ ఆదేశాలను అనుసరిస్తూ బి.జే.పి.పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడారు నా వెన్నంటి ఉంటూ బి.జే.పీ.పార్టీ కార్యక్రమాలు రాష్ట్ర బి.జే.పీ.పార్టీ ఆదేశాలను,ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో, నిర్వహిస్తూ,నాతో కలసి బి.జే.పి.పార్టీని బలోపేతం చేస్తున్న ముదినేపల్లి మండల బి.జే.పి.కుటుంబ సభ్యులందరికి

### కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ



**ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్**

ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామం లొ..శ్రీ కృష్ణాష్టమి మొదటి వార్షికోత్సవ వేడుకలలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఏం.పీ.పీ. సత్యనారాయణ మాట్లాడుతూ...వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపారు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించారు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు అని అన్నారు.ఈ కార్యక్రమం లొ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు (అల్లూరు సర్పంచ్ ) శీలం రామకృష్ణ, బొమ్మినంపాడు. మాజీ పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్ యర్ర శ్రీరాములు, మరియు గ్రామ వై.ఎస్.అర్.సీ.పీ. నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సీ ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు ఎల్. ఓ. సీ లను లబ్ధిదారులకు పంపిణీ

ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ ఆగస్ట్ 16 ఎల్లో సింగం

డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీ ఎమ్ ఆర్ ఎఫ్ద్వారా మంజూరైన రూ.25,61,419/- విలువైన చెక్కులు మరియు ఎల్. ఓ. సీ లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం నిధులు పొందినట్టు తెలియజేయబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను ప్రభుత్వ స్థాయిలో గుర్తించి, అవసరమైన సాయాన్ని అందించడం మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా బాధితులకు ఉపశమనం కలిగించేందుకు మా ప్రయత్నం కొనసాగుతుంది అని తెలిపారు ,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు %జవీ=ఖీ% లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్య పరిష్కరిస్తామని వచ్చి నోట్లో మట్టి కొట్టిన అధికారులు!

**- తప్పుడు దర్యాప్తులు చేసి సంతకాలు పెట్టాలని ఒత్తిడి!!.**

**- రంపచోడవరం తాసిల్దార్ రెవిన్ ఇన్స్పెక్టర్ మరియు స్థానిక వీఆర్వో పై చర్యలు తీసుకోవాలి.**

**- నర్సాపురం బ్లాక్ మెటల్ క్వారీ పై ఫిర్యాదు చేసిన నరసాపురం గ్రామ ఫిర్యాదుదారులు డిమాండ్.**



రంపచోడవరం ఆగస్టు 16 (ఎల్లో సింగం ప్రతినిధి)

:గ్రామంలోకి వచ్చి మా ఫిర్యాదు పై గ్రామ సభ పెట్టి సమస్య పరిష్కరిస్తామన్న రెవెన్యూ అధికారులు మా నోట్లో మట్టి కొట్టి పోయారని నరసాపురం మెటల్ క్వారీ పై ఫిర్యాదు చేసిన బాధితులు ఆవేదనవ్యక్తపరిచారు. నరసాపురం మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని నిధులు అవకతవకలపై విచారణ జరపాలని మే నెలలో ఫిర్యాదు చేస్తే మొదటిగా సబ్ కలెక్టర్ ఆఫీస్ లో గత సబ్ కలెక్టర్ గారి సమక్షంలో దర్యాప్తు జరిపారని ఆ సమయంలో కూడా గత సబ్ కలెక్టర్ అక్రమదారులకే కొమ్ముకాస్తూ మాట్లాడారని, ఆ తర్వాత ఆగస్టు ఆరో తారీఖున రంపచోడవరం ఎమ్మార్వో కార్యాలయంలో విచారణ జరిపారని ఆరోజు ఎమ్మార్వో వారు నరసాపురం గ్రామానికి వచ్చి గ్రామ సభ నిర్వహించి ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని దానికి అనుగుణంగా ఆగస్టు 14వ తారీఖున నర్సాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో రంపచోడవరం మండల తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు స్థానిక విఆర్ఓ,ప్రజలు పాల్గొన్నారు ఈ సమయంలో క్వారీ నిర్వహదారులు ఎవరు కూడా దరఖాస్తు లో పేర్కొన్న విధంగా నిధులు అవకతవకలపై సరైన లెక్కలు చూపించలేదు. అదేవిధంగా వచ్చిన అధికారులు ఎవరు కూడా క్వారీ వల్ల జరుగుతున్న నష్టం గురించి గానీ నిధులు గురించి గానీ చర్చించలేదు. ఇవేమీ జరగకుండానే తూతూ మంత్రంగా గ్రామ సభ పెట్టి బలవంతంగా సంతకాలు చేయాలని ఒత్తిడి చేశారని అయితే ఫిర్యాదుదారుల మైన మేము ఎవరు కూడా సమస్య పరిష్కారం అయ్యేవరకు సంతకాలు చేయమని తెలియజేయడంతో సమస్యలపై ఆఫీసుకు వస్తే అప్పుడు మీ సంగతి చెప్తామని ఆర్ ఐ, వి ఆర్ ఓ లు నసుక్కున్నారని వారు తెలియజేశారు . ఫిర్యాదుదారుల మైన మేము ఇంటికి వచ్చేసాక అధికారులు కుట్ర తోటి క్వారీ నిర్వహణదారులతోటి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారితో కుమ్మక్కై ఫిర్యాదుదారులు, క్వారీ నిర్వహణదారులు ఊర్లో చర్చించుకుంటామని అన్నట్లుగా తప్పుడు నివేదిక రాసి ఇంతటితో ఈ సమస్య పరిష్కారం అయిందని రాత్రిపూట వచ్చి వీఆర్వో తమ చేతిలో నోటీసు ఇచ్చి వెళ్లిపోయారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఫిర్యాదులో పేర్కొన్న విధంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వచ్చిన అధికారులు అక్రమార్కులకు లొంగిపోయి మా నోట్లో మట్టి కొట్టి వెళ్లారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. తాసిల్దార్, ఆర్ ఐ , విఆర్ఓ లపై మరియు క్వారీ సమస్యలపై మరొకసారి పిఓ, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని అప్పటికి అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులతో సహా అందరిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వారు తెలియజేశారు నరసాపురం మెటల్ క్వారీపై జరుగుతున్న కుట్రలు, అధికారుల నిర్లక్ష్యం పై ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమార్కులపై , అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు దారులమైన మేము ఎక్కడ సంతకం చేయలేదని ఎక్కడ రాజీ పడలేదని అధికారులే రాజీ పడ్డట్టు తప్పుడు నివేదికలు తయారుచేసి మా సమస్య పరిష్కారమైనట్లు నోటీస్ ఇచ్చి వెళ్ళిపోయారని ఇది అత్యంత దారుణమైన విషయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సమస్యని ఇంతటితో వదిలిపెట్టబోమని అక్రమాలతో నడుస్తున్న మెటల్ క్వారీ పై చర్యలు తీసుకునే దాకా, నిధులుదుర్వినియోగం పై చర్యలు తీసుకునే దాకా , క్వారీ వల్ల నష్టపోయిన గ్రామ ప్రజలకు, రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని ఆపమని వారి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోడియం అరుణకుమారి, కోటం. పండమ్మ కోసు. దేవి శ్రీదేవి, సారపు. దుర్గా భవాని, చోడి. అనిల్ కుమార్ దొర పాల్గొన్నారు.

# గుడివంకలో ఆడికృతిక ఉత్సవాలు...

కుప్పం నియోజకవర్గం ఆగస్టు 16/(ఏల్లో సింగం



గుడిపల్లి మండలం గుడివంక కొండపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతిక ఉత్సవాలుఘనంగా నిర్వహిం చారు. మండల టీడీపీ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వీపుకు కొక్కీలు తగిలించుకుని క్రేన్ కు వేలాడుతూ వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆంధ్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు..ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# స్నేహాలయ వృద్ధాశ్రమానికి 26 కిలోల రైస్‌బ్యాగ్‌ను నిత్యవసర సరుకులు అందించిన కర్రా బెనర్జీ బాబు..



మచిలీపట్నం: ఆగస్టు :16:ఎల్లో సింగం న్యూస్..

మచిలీపట్నంలోని స్నేహాలయ వృద్ధాశ్రమానికి 26 కిలోల రైస్‌బ్యాగ్‌ను నిత్యవసర సరుకులు అందించిన కర్రా బెనర్జీ బాబు... కృతజ్ఞతలు తెలిపిన స్నేహాలయ వృద్ధాశ్రమం..

# ఐటిడిఏకి రెగ్యులర్ ప్రాజెక్టు అధికారికి నియమించాలి

సీతంపేట ఆగస్ట్ 16(ఎల్లో సింగం)

పాలకొండసబ్‌లెక్టర్గాకొత్తవారినిప్రభుత్వంనియమించిన నేపథ్యంలో సీతంపేట ఐటిడిఎ ఇంఛార్జి పిఒసి. యశ్వంత్ కుమార్ రెడ్డి సీతంపేట పిఒగా ఉండటానికిప్రయత్నం చేస్తున్నారని అతను తమకు వద్దని పలువురు వ్యక్తులుతేల్చి చెప్పారు. సీతంపేట మండలం, సీతంపేట ఆదివాసిజాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర సమావేశం స్థానికసిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆదివాసి జెఎసి అధ్యక్షుడు బిడ్డిక శ్రీనివాసరావుమాట్లాడుతూ యస్వంత్ కుమార్ రెడ్డి పిఒగా తమకొద్దనిసభాముఖంగా తెలియజేశారు. ప్రతి ఐటిడిఎలో జీవో 3పునరుద్ధరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ వర్క్ షాప్నిర్వహిస్తే ఇక్కడ మాత్రం ఈయననిర్వహించలేదన్నారు.ఆదివాసీల మనోభావాలు, ఆదివాసీ అభివృద్ధి గాని, ఆదివాసికల్చర్ గురించి పట్టించుకోలేదన్నారు. ఈయనకు ఆదివాసీలపట్ల విశ్వాసం లేదన్నారు. అడలి వ్యూ పాయింట్ పార్కుకి వెళ్లినపర్యాటకులు ఎంతోమంది రోడ్డు బాగు లేక ప్రమాదాలు జరిగి చనిపోయినా సరే వాటి గురించి పట్టించుకోలేదన్నారు.ఏజెన్సీలో షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న అడలి వ్యూ పాయింట్ లోగిరిజనేతరులకు అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున కూడా సమన్వయలోపంకనిపించిందన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం గానీ, ఎల్విన‌పేట కోర్టు ఆర్డర్ 29 ఎఎల్టిఆర్ కేసులు అమలు చెయ్యలేదన్నారు.సీతంపేట హై స్కూల్ ఎదురుగా ఉన్న గిరిజనేతర భవనానికిఅనుమతులు ఇవ్వడం, ప్రభుత్వ స్థలం జిసిసి ల్యాండ్ని 13సంవత్సరాలు లీజ్ కు ఇవ్వడంకూడా లోపంగా ఆదివాసీ జెఏసిభావిస్తోందన్నారు. సీతంపేట ఐటిడిఎ అభివృద్ధికి ఆయనచేసింది శూన్యమన్నారు .ఈయనవల్లఆఖరుకుఐటిడిఎఉందోలేదో అనే స్థాయికి ఆదివాసీలు వచ్చారంటే పరిస్థితి అర్ధంయాక్షన్ కమిటీ అధ్యక్షులుబిడ్డికశ్రీనివాసరావుచేసుకోవాలన్నారు. అటువంటి వ్యక్తిని తొలగించి కొత్త రెగ్యులర్ ప్రాజెక్ట్ అధికారిని నియమించాలని కోరారు. ఈ



సమావేశంలోసీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శులుబిడ్డికఉమామహేశ్వరరావు, కొండగొర్రె భాస్కరరావు,

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in